ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
Andhra Pradesh State Road Transport Corporation

# కాంట్రాక్టు డ్రైవర్ల కొరకు ఉద్యోగ ప్రకటన

**(షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు జాతుల అభ్యర్థుల కొరకు మాత్రమే)**

* * *

ఏ.పి.యస్.ఆర్.టి.సి నార్త్ ఈస్ట్ కోస్టల్ రీజియన్, విజయనగరంలో కాంట్రాక్టు ప్రాతిపదికన డ్రైవర్ల నియామకము కొరకు షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు జాతుల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| | | | |
|---|---|---|---|
| **ఉద్యోగాల సంఖ్య:** | షెడ్యూల్డ్ కులములు | : | 17(విజయనగరం జిల్లా) |
| | షెడ్యూల్డ్ జాతులు | : | 42(విజయనగరం జిల్లా) |
| | షెడ్యూల్డ్ కులములు | : | 18(శ్రీకాకుళం జిల్లా) |
| | షెడ్యూల్డ్ జాతులు | : | 44(శ్రీకాకుళం జిల్లా) |
| | మొత్తము ఖాళీలు | : | **121** |

**(పైన తెలిపిన ఖాళీల సంఖ్య తాత్కాలికము, అది పెరుగవచ్చు లేదా తగ్గవచ్చు)**

**నెలవారీ ప్రతిఫలము:** రూ. 7,180/-లు మాత్రమే

**ఇతర అర్హతా నియమావళి:** అ)ఎంపిక తేది నాటికి అభ్యర్థులు తప్పనిసరిగా 18 నెలలకు తక్కువ కాకుండా నిరవధికంగా హెచ్.జి.వి./హెవీ ప్యాసింజరు వాహనము/ట్రాన్స్‌పోర్టు వాహనము డ్రైవింగు లైసెన్సు కలిగి ఉండవలెను.

ఆ) తెలుగు లేదా ఉర్దూ భాషలో చదువుట మరియు వ్రాయుట వచ్చి ఉండవలెను.

ఇ)160 సెం.మీటర్ల కన్నా తక్కువ ఎత్తు ఉండరాదు.

ఈ)అభ్యర్థులు తేది 01.07.2013 నాటికి 22 సంవత్సరములకు ఎక్కువ మరియు 45 సంవత్సరములకు తక్కువ వయసు కలిగినవారై ఉండాలి.

ఉ)వికలాంగ అభ్యర్థులు అర్హులు కారు.

**నిర్ణీత దరఖాస్తు ఫారములు:** అ)తేది 25.11.2013 నుండి అన్ని పని దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రము 17.00 గంటల వరకు శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల లోని అన్ని డిపో మేనేజర్ల వారి కార్యాలయములలోను తేది 12.12.2013 వరకు ఒక దరఖాస్తుకు రూ.100/-ల చొప్పున అమ్మకానికి లభిస్తాయి.

ఆ)ఖాళీ దరఖాస్తులు జెరాక్సులు కాని బయటి ఏజెన్సీల ద్వారా విక్రయించబడినవి కాని పరిగణనలోనికి తీసుకొనబడవు.

ఇ)ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి వారిచే స్పాన్సరు చేయబడిన అభ్యర్థులు మరియు జిల్లా సైనిక సంక్షేమ బోర్డుచే స్పాన్సరు చేయబడిన మాజీ సైనికోద్యోగులు కూడా పై రుసుము చెల్లించి, దరఖాస్తులు పొందవచ్చును.

....2....

**<u>చివరి తేది:</u>** దరఖాస్తులు అమ్ముటకు మరియు స్వీకరించుటకు చివరి తేది 12.12.2013 సాయంత్రము 17.00 గంటల వరకు. చివరి తేది మరియు సమయము ఎట్టి పరిస్థితులలోను పొడిగించబడవు.

**<u>ఎంపికవిధానము:</u>**అందిన దరఖాస్తుల ఆధారముగా శారీరక మరియు డ్రైవింగ్ టెస్టుల ద్వారా ఎంపిక జరుగును. ఎటువంటి కారణములు తెలుపకుండగనే ఏ దశలోనైనా, ఏ సమయములోనైనా నియామకపు ప్రక్రియను రద్దు చేసే హక్కు సంస్థకు కలదు.

**<u>దరఖాస్తుకు తప్పనిసరిగా జత పరుచవలసిన డాక్యుమెంట్లు:</u>**

1. పుట్టిన తేది ధృవ పత్రము.
2. విద్యార్హత ధృవ పత్రము.
3. డ్రైవింగు లైసెన్స్.
4. ఎంపిక తేది ముందు నుండి ఆరు(6) నెలల లోపు సంబంధిత తహాశీల్దారు నుండి జారీ చేయబడిన నివాస ధృవ పత్రము (ఎనెక్సురు-ఏ, బి, సిలో ఏదైనా పొందు పరుచునట్లు).
5. ఇంటిగ్రేటెడ్ కుల ధృవీకరణ పత్రము(Integrated Caste Certificate) సంబంధిత రెవెన్యూ అధికారి నుండి పొందినది.
6. మాజీ సైనికోద్యోగులు డిశ్చార్జి సర్టిఫికేటును జత పరుచ వలయును.
7. రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు.
8. రూ.10/-ల విలువ కల స్టాంపులను అంటించిన 20సెం.మీ * 10సెం.మీ.ల సైజు కలిగి, స్వంత చిరునామా కలిగిన రెండు కవర్లను జత పరుచ వలెను.

కేసు నెం.పి1/684(1)/2013-ఆర్.ఎం.-ఎన్.ఇ.సి.ఆర్.
తేది: 20.11.2013

**రీజనల్ మేనేజరు**
**ఎన్.ఇ.సి.ఆర్.:విజయనగరం**